క్లుప్తంగా

డీపీఆర్ఓ కార్యాలయ అటెండర్‌కు ప్రశంసపత్రం



జనగామ: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఉత్తమ సేవలకు గాను జనగామ డీపీఆర్ఓ కార్యాలయ అటెండర్ వి.రేణుక శుక్రవారం ధర్మకంచ మినీ స్టేడియంలో కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



పాలకుర్తి: మండలంలోని అయ్యంగారిపల్లిలో జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు సెంట్రల్ హైమాస్ట్ లైట్లు శుక్రవారం ప్రారంభించారు. జెడ్పీ స్పెషల్ గ్రాంట్ ఎస్ఎఫ్‌సీ ద్వారా మంజూరయ్యాయి. కార్యక్రమంలో సర్పంచ్ రజితా కర్నాకర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ. మదార్, మార్కెట్ మాజీ చైర్మన్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీచండికాదేవికి శ్రీసూకత విదానేన పంచామృత అభిషేకం, శ్రీలలితా సహస్రనామా పారాయణం, నీ రాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ వైభవగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



జనగామ రూరల్: భారత రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా తెలుసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో నెహ్రూపార్క్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ ప్రతిమతో రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సందీప్‌కుమార్, రవి,లక్ష్మణ్, రవి, రాము, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక

కొడకండ్ల : మండలంలోని మొండ్రాయి గ్రామ భవన నిర్మాణ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొపాటి శ్రీను, ఉపాధ్యక్షుడిగా మచ్చ నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా దొపాటి నర్సింహా, కోశాధికారిగా మచ్చ పరుశరాములు, గౌరవ సలహాదార్లుగా జలంధర్, ఉప్పలయ్య, అంజయ్య, ఎల్లయ్య, ఉప్పలయ్య, వెంకన్న, సోమయ్య, మైసయ్య, నాగరాజులు ఎన్నికయ్యారు.

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

చిల్పూరు : బడీడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తహసీల్దార్ సరస్వతి అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం బహుమతులను అందజేశారు. సమావేశంలో డీటీ విమల, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

కొడకండ్ల : సంక్రాంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్ బహుమతులు పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి పొందిన ఆకవరం పావని, ద్వితీయ పొన్నం నవ్య, తృతీయ నర్మెట్ట అమరావతిలతో పాటు పదిమంది కన్సోలేషన్ బహుమతులను అందజేసారు.

చిల్పూరు: విద్యార్థులకు చదువు ఒక్కటే ముఖ్యం కాదని మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని బహుమతుల దాత, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ అన్నారు. మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం హెచ్‌ఎం కర్నాకర్ అధ్యక్షతన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

జఫర్‌గఢ్ : చదువులో బాలికలు రాణించాలని సర్పంచ్ భూక్య పార్వతి రవి అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో క్రీడా పోటీల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ మాట్లాడారు.



రఘునాథపల్లి : జెండా ఎగురవేస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి



జనగామ: జెండా ఎగుర వేసి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా



జనగామ: జెండా ఎగుర వేసి నమస్కరిస్తున్న సీజేఐటీ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలో, వాడ వాడలా మువ్వన్నెల జెండా ఎగిరింది. కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీందర్‌శర్మ, జడ్జిలు, బార్ అధ్యక్షులు కూరెళ్ల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జెండా ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి, డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, కౌన్సిలర్లు స్వచ్ఛంద సంస్థలు, తదితర చోట్ల జాతీయ జెండాలను ఎగుర వేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ సమీపంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ఆర్‌డీఓ రమేష్, తహసీల్దార్ కార్యాలయం వద్ద వెంకటేష్, ఏసీపీ కార్యాలయం వద్ద శ్రీనివాసరావు, సీఐ రాజు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంబంధిత అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



జనగామ: జెండాకు వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ



జనగామ : శ్రీ సరస్వతి విద్యాలయంలో



జనగామ : వనితా క్లబ్ ఆధ్వర్యంలో..



జనగామ:12వ వార్డులో బహుమతులు అందిస్తున్న కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీనాగరాజు



జనగామ:20వ వార్డులో పాల్గొన్న కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం



జనగామ: డీసీసీ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేసిన యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి



జనగామ : ఏబీవీ హైస్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్త



స్టేషన్ ఘన్‌పూర్ : జెండావిష్కరణ చేస్తున్న రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్ : జెండా ఎగుర వేస్తున్న ఆర్‌డీఓ



స్టేషన్ ఘన్‌పూర్ : జెండా వేడుకల్లో ఈఓ, సర్పంచ్



స్టేషన్ ఘన్‌పూర్ : సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో..



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో..



జనగామ : సీపీఐ కార్యాలయం వద్ద రాజారెడ్డి



జనగామ: వీవర్స్ కాలనీలో శ్రీరాం శ్రీనివాస్



చిల్పూరు : జెండావిష్కరించిన ఎంపీడీఓ వేణుగోపాల్



దేవరుప్పుల : వివిధ వేషధారణలతో విద్యార్థుల ర్యాలీ



తరిగొప్పుల: కేజీబీవీలో ..



జఫర్‌గఢ్ : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్



కొడకండ్ల : జెండావిష్కరిస్తున్న తహసీల్దార్



పాలకుర్తి : జెండావిష్కరిస్తున్న తహసీల్దార్



బచ్చన్నపేట : జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్



లింగాలఘణపురం : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ వినయలత



నర్మెట : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి



పాలకుర్తి : వావిలాల గ్రామంలో 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



జనగామ : 2వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ అనిత



స్టేషన్ ఘన్‌పూర్ : కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న శిరీష్‌రెడ్డి

జాతర కమిటీ చైర్మన్ ఎన్నిక వాయిదా

● రసాభాసగా ఎన్నిక సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని శ్రీ చింతగట్టు సమ్మక్క–సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక విషయంలో రోజురోజుకు జాప్యం జరుగుతోంది. దీంతో జాతర ప్రాంగణం వద్ద ఇంతవరకూ ఎలాంటి పనులు చేపట్టలేదు. జాతర సమీపిస్తుండగా కమిటీని ఎన్నుకునే ఉద్దేశ్యంతో జాతర ప్రాంగణం వద్ద ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల పెద్దలు శుక్రవారం సమావేశమయ్యారు. అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చైర్మన్ పదవి తమ పార్టీ వారికే రావాలని పట్టుపడుతుండగా బీఆర్‌ఎస్ నాయకులు నియోజవర్గంలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నాడని, బీఆర్‌ఎస్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా చైర్మన్ పదవితో పాటు కమిటీలో తమ గ్రామాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయా గ్రామాల వారు ఒత్తిడి తీసుకొస్తున్నారు. కాంగ్రెస్, సీపీఎం నాయకులు కాంగ్రెస్ నుంచి రంగరాయగూడెంకు చెందిన జూలుకుంట్ల శిరీష్‌రెడ్డిని చైర్మన్ చేసేలా ఇప్పటికే సన్నాహాలు చేపట్టారు. అయితే బీఆర్‌ఎస్ నుంచి ఇప్పగూడెం, రంగరాయగూడెం గ్రామాల నుంచి చైర్మన్ పదవి కావాలని బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కోరుతున్నారు. దాంతో చైర్మన్ ఎన్నిక రసవత్తరంగా పోటాపోటీగా మారింది. ఈ క్రమంలో ఆయా పార్టీల నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ప్రస్తుతానికి రెండు రోజుల వరకు వాయిదా వేశారు. జాతరకు కొద్ది రోజులే గడువు ఉండటం, ఇంతవరకూ ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో కమిటీ ఎప్పుడు పూర్తవుతుంది, పనులు ఎప్పుడు చేపడతారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సమావేశంలో జాతర శాశ్వత గౌరవ అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, సర్పంచ్‌లు పరశురాములు, అశోక్, అనూష, శిరీష్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, వెంకన్న, యాకయ్య, రమేష్, రవీందర్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.



జాతర ప్రాంగణం వద్ద సమావేశమైన వివిధ పార్టీల నాయకులు

సమ్మక్క జాతర వేలం ఆదాయం రూ.6.75 లక్షలు

తరిగొప్పుల : మండలంలోని బొత్తలపర్రె. బొంతగట్టు నాగారం గ్రామాల పంచాయతీల సరిహద్దులో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో వివిధ హక్కుల కోసం శుక్రవారం వేలం నిర్వహించారు. కొబ్బరికాయలకు రూ. 12 వేలకు భూక్య రవినాయక్, బెల్లం రూ.46 వేలకు మూడావత్ సంపత్, కోళ్లు రూ.93 వేలు రంగు మహదేవ్ విక్రయం హక్కులను దక్కించుకున్నారు. వేలం ద్వారా మొత్తం రూ.3.21 లక్షల ఆదాయం వచ్చినట్లు జాతర కమిటీ చైర్మన్ సభావత్ రాజు, వైస్ చైర్మన్ నాం శ్రీనివాస్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య జుంలాల్‌నాయక్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

31న బహిరంగ వేలం

పాలకుర్తి టౌన్: వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 31న ఉదయం 11 గంటలకు కొబ్బరి ముక్కలు పోగుచేసుకునే హక్కు, ఆలయంలో క్యాంటీన్ నడుపుకొనే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఈనెల 30న సాయంత్రం 5 గంటల వరకు ఆలయ కార్యాలయంలో రూ.1000 చెల్లించి షెడ్యూలు పొందాలని ఈఓ కోరారు.

ఘన్‌పూర్‌లో మంజూరైన పనులేమీ లేవు

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో ప్రస్తుతం కొత్తగా మంజూరైన పనులు ఏమీ లేవని, గతంలో నేను మంజూరు చేసిన పనులు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలు జరగాల్సి ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్‌కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం నియోజవకర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో ఒక రకమైన అనిశ్చితి ఏర్పడిందన్నారు. స్థానిక సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామాల్లో, పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మండలస్థాయిలో సమన్వయంతో కార్యక్రమాలు చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఘన్‌పూర్ సర్పంచ్ సురేష్‌కుమార్, నాయకులు కుమార్, ప్రసాద్, పావని తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గేను కలిసిన చైర్మన్

బచ్చన్నపేట : అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, సీఎం రేవంత్‌రెడ్డిలను వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైద్రాబాద్‌లో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఫౌండేషన్ ద్వారా చేపడతున్న సేవా కార్యక్రమాలను గురించి వివరించామని తెలిపారు. ఆయన వెంట వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సలహాదారు ఈశ్వర్, పలువురు ఉన్నారు.



మల్లికార్జున ఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న చైర్మన్ నరేష్‌కుమార్

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబాలకు పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్‌కు చెందిన మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య తండ్రి పోశయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లులో ఇటీవల మృతి చెందిన బుచ్చమ్మ కుటుంబానికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగేష్‌గౌడ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్ 25 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు.

పాలకుర్తి టౌన్: మండలంలోని శాతపురం శివారు కేవ్లా తండాలో జర్నలిస్టు దేవోజీ తల్లి గుగులోతు దూలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ఆర్థికసాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఉన్నారు. అలాగే సీపీఎం జిల్లా నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, సేవాలాల్ సంఘం నుంచి నాయకులు పరామర్శించారు.

ప్లాట్ల చదును అడ్డుకున్న బీజేపీ నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల గ్రామంలోని ఓ స్థలంలో మట్టికుప్పలు పోసి చదును చేసే పనులను శుక్రవారం బీజేపీ నాయకులు, స్థానికులు అడ్డుకున్నారు. రామాలయం కోసం కేటాయించిన భూమిని ఎలా కబ్జా చేస్తారని ప్రశ్నించారు. సర్వే నంబర్ 443లోని 203, 204 ప్లాట్లు గతంలో తహసీల్దార్ విద్యాసాగర్, సర్పంచ్ బండి యాదగిరి సమక్షంలో రామాలయం కోసం కేటాయించా రని, ఇప్పుడా ప్లాట్లను కొందరు నాయకులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

ముళ్ల చెట్ల తొలగింపు

చిల్పూరు: దేవాలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు పిచ్చిమొక్కలతో నిండి ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సమంజసం కాదని విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు అన్నారు. మండలంలోని రాజవరంలో కాకతీయుల కాలంలో నిర్మించిన త్రికుటాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు పిచ్చి మొక్కలతో నిండిపోగా శుక్రవారం వాటిని తొలిగించి శుభ్రంచేశారు.

పెద్ద చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్ద చెరువును ఇరిగేషన్ ఈఈ వినయ్‌బాబు, డీఈ రామకృష్ణలు శుక్రవారం సందర్శించారు. సరిగా పని చేయని తూము, కట్టపై ముళ్లచెట్లు, కట్ట నాణ్యత, దెబ్బతిన్న మత్తడిని పరిశీలించారు. స్థానికులు, ఆయకట్టు రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెరువు తూము మరమ్మతు, కట్టపై కంప చెట్ల తొలగింపు, మత్తడి మరమ్మతుల కోసం పరిశీలించినట్లు ఇరిగేషన్ ఏఈ గీత తెలిపారు.

పాలకవర్గం సేవలు ఆదర్శనీయం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ పంచాయతీ పాలకవర్గం సేవలు ఆదర్శనీయమని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, మేడిపల్లి నరేషలు అన్నారు. పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో శుక్రవారం జీపీ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సమాజహితం కోరే చిరంజీవి చిరస్మరనీయుడు

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా సమాజహితం కోరే చిరంజీవి చిరస్మరణీయంగా నిలుస్తారని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్ అన్నారు. శుక్రవారం ధర్మాపురం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థి, బీఆర్‌ఎస్ యూత్ ఆర్గనైజర్ వంగాల చిరంజీవి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నిర్మించిన శ్రీ సరస్వతి విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. జీవితంలో రాణించాలంటే విద్యయే ఎకైక మార్గమన్నారు.

ఏకగ్రీవంగా కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

తరిగొప్పుల : కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని భోజ్యాతండాలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ, యూత్, మహిళా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా లావుడ్య తిరుపతి, ఉపాధ్యక్షులుగా ముడావత్ వాగ్యా, బానోతు రమేష్, కార్యదర్శిగా భూక్య చోక్లా, కోశాధికారిగా అజ్మీరా సంపత్, సలహాదారుడిగా లావుడ్య భీమా, యూత్ కమిటీ అధ్యక్షుడిగా అజ్మీరా రవి, ఉపాధ్యక్షుడిగా జాటోతు పరమేశ్వర్, కార్యదర్శిగా సాంబ, కోశాధికారిగా లావుడ్య వాగ్యా, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా జాటోతు రాజేందర్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా జాటోతు మౌని, ఉపాధ్యక్షురాలిగా లావుడ్య సుగుణ, కార్యదర్శిగా అజ్మీరా శోభ, కోశాధికారిగా ముడావత్ సారిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.